TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440

RNI: TELTEL12349

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : | సంచిక : 40 | 2- 5 - 2024 గురువారం | పేజీలు : 6 | వెల.4/-




**సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ పాయింట్స్..**

తెలంగాణ అడిగింది...
పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా
బీజేపీ ఇచ్చింది...
"గాడిద గుడ్డు"
తెలంగాణ అడిగింది...
రైల్వే కోచ్ ఫ్యాక్టరీ.
బీజేపీ ఇచ్చింది...
"గాడిద గుడ్డు"
తెలంగాణ అడిగింది...
బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ
బీజేపీ ఇచ్చింది...
"గాడిద గుడ్డు"
తెలంగాణ అడిగింది...
కృష్ణా, గోదావరిలో వాటాల పంపకం
బీజేపీ ఇచ్చింది...
"గాడిద గుడ్డు"
తెలంగాణ అడిగింది...
మేడారం జాతరకు జాతీయహోదా
బీజేపీ ఇచ్చింది...
"గాడిద గుడ్డు"
తెలంగాణ అభివృద్ధికి బీజేపీనే అడ్డు...
పదేండ్ల మోడీ పాలనలో తెలంగాణకు
ఇచ్చింది పెద్ద "గాడిద గుడ్డు".

- తెలంగాణ అడిగింది ఇవే..
- పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా
- కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ
- బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ
- కృష్ణా గోదావరి జలాల్లో వాటాల పంపకం
- మేడారం జాతరకు జాతీయ హోదా..
- ఇవేమీ పట్టించుకోని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం
- ఏదో ఇచ్చినట్టు బిల్డప్ ఇస్తున్నారని మోదీపై ధ్వజం
- ఇంటలెక్చువల్స్‌ని ఆకట్టుకుంటున్న రేవంత్ ట్వీట్
- సామాన్యుల్లోనూ తలెత్తుతున్న కొత్త ఆలోచనలు
- ఎన్నికల వేళ ప్రచారంలో దూకుడు పెంచిన కాంగ్రెస్

# కేంద్రం ఇచ్చింది గాడిద గుడ్డు

## బీజేపీ తీరుపై రేవంత్ ట్వీట్

జనరల్ ఎలక్షన్స్ వేళ తెలంగాణలో రాజకీయం రసవత్తరంగా మారింది. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటలు తూటాల్లా పేలుతున్నాయి. ఒక పార్టీపై మరో పార్టీ లీడర్లు విమర్శలతో దాడి చేస్తున్నారు.అవినీతి, అక్రమాలు చేశారంటూ ఆరోపణలు చేసుకుంటున్నారు. అయితే.. గతం కంటే భిన్నంగా పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి దూకుడు పెంచారు. అటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను దూషిస్తూనే.. ఇటు బీజేపీ నేతలను మాటలతో చెడుగుడు ఆడేస్తున్నారు. ఇక.. నామినేషన్ల పర్వం ముగిసి పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత తెలంగాణలో ప్రచారానికి ప్రధాని మోదీ వచ్చారు. దీంతో ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ చీఫ్ రేవంత్ వారికి దీటుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాగా, మోదీ రాకతో రేవంత్ కాస్త కొత్త ఒరవడితో విమర్శల దాడికి దిగారు.ఇన్నాళ్లు తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ సర్కారు ఏమీ ఇవ్వలేదని, అభివృద్ధి కోసం ఎన్నో అడిగితే ఇచ్చింది గాడిద గుడ్డు అంటూ సెటైరికల్‌గా మాట్లాడుతున్నారు. పలు సభల్లో ఈ వ్యాఖ్యలు ఆసక్తి కలిగిస్తుంటే.. ట్విట్టర్ (ఎక్స్) వేదికగా చేసిన ట్వీట్ ఇంటలెక్చువల్స్‌ని మరింత ఆలోచనలో పడేసింది. వాస్తవంగా తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఆలోచనలో పడేసింది.వాస్తవంగా తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఏమి ఇచ్చింది. అనే ప్రశ్న ఇప్పుడు అందరిలో తలెత్తుతోంది. సీఎం రేవంత్ తన వ్యక్తిగత ట్విట్టర్‌లో పోస్టు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి..

## ఏపీ, తెలంగాణలో మోదీ పర్యటన.. షెడ్యూల్ ఫిక్స్ !



లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి తెలంగాణకు రానున్నారు. ఈ మేరకు రాష్ట్రంలో ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల (మే) 8, 10 తేదీల్లో ఆయన తెలంగాణలో బీజేపీ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నెల 8న వేములవాడ, వరంగల్ సభలకు మోదీ హాజరుకానున్నారు. ఇక 10వ తేదీన మహబూబ్‌నగర్‌తో పాటు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.మరోవైపు ఏపీలోనూ ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది. ఈ నెల 3, 4 తేదీల్లో ఆయన రాష్ట్రంలో పర్యటించనున్నారు. 3న పీలేరు, విజయవాడల్లో మోదీ పర్యటించనున్నారు. 4న రాజమండ్రి, అనకాపల్లిలో పర్యటిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.



## వేసవిలో మరిన్ని ప్రత్యేక రైళ్లు..

రైల్వే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త అందించింది. వేసవి రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు వెల్లడించింది. సికింద్రాబాద్ %–% సంత్రగాచి %–% సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడిపించినున్నట్లు ప్రకటించింది. సికింద్రాబాద్ %–% సంత్రగాచి (07243) మధ్య జూన్ 30 వరకూ ప్రతి ఆదివారం, అలాగే, సంత్రగాచి %–% సికింద్రాబాద్ (07235) మధ్య జులై 2 వరకూ ప్రతి మంగళవారం ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది.

**పలు ప్రత్యేక రైళ్ల పొడిగింపు..**

వేసవి రద్దీ దృష్ట్యా పలు ప్రత్యేక రైళ్లను పొడిగించినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్ %–% రామాంతపూర్ (07695) జూన్ 26 వరకూ, రామాంతపూర్ %–% సికింద్రాబాద్ (07696) జూన్ 28 వరకు పొడిగించినట్లు అధికారులు తెలిపారు. అలాగే, సికింద్రాబాద్ %–% దిబ్రుఘర్ (07046) జూన్ 24 వరకూ, దిబ్రుఘర్ %–% సికింద్రాబాద్ (07047) జూన్ 27 వరకూ పొడిగించినట్లు వెల్లడించారు. ప్రయాణికులు ఈ సర్వీసులను వినియోగించుకోవాలని సూచించారు.

## నా ప్రచారాన్ని నిషేదిస్తే.. కార్యకర్తలు రెట్టింపుగా పనిచేస్తారు : కేసీఆర్



తెలంగాణ లోక్ సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఎన్నికల కమీషన్ షాకిచ్చింది. 48 గంటలపాటు ఎలాంటి ప్రచార కార్యక్రమాలు చేయొద్దని నిషేధం విధించింది. అయితే, దీనిపై కేసీఆర్ స్పధించారు%ొ% మహబూబాబాద్ లో జరిగిన రోడ్ షోలో మాట్లాడుతూ%ొ% "ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, మరి ఆయనపై ఈసీ ఎందుకు చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. రేవంత్ నా పేగులు మెడలో వేసుకుంటా, గుడ్లు పీకుతా అన్నాడు. ఆయనపై ఈసీ చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. ఎన్నికల కమీషన్ 48 గంటలు నా ప్రచారాన్ని నిషేదిస్తే.. 96 గంటలు అవిశ్రాంతంగా బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేస్తారు" అని కేసీఆర్ అన్నారు.

## ఎల్లుండి నుంచి ఇంటింటికీ ఓటింగ్

- 3, 4 తేదీల్లో నిర్వహిస్తాం
- 85 ఏళ్ల పైబడిన వారికి అవకాశం
- హైదరాబాద్‌లో మొత్తం 22 లక్షల మంది ఓటర్లు
- 1944 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- వివరాలు వెల్లడించిన రిటర్నింగ్ ఆఫీసర్ అనుదీప్




హైదరాబాద్‌లో 85 ఏళ్లు పైబడిన ఓటర్లకు ఇంటింటికి ఓటు వేసేందుకు ఏర్పాట్లు చేసినట్టు హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మే 3, 4 తేదీల్లో ఎన్నికల సిబ్బంది వారి గృహాలకు వెళ్లి ఓట్లను స్వీకరిస్తారని అన్నారు. హైదరాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ నియోజకవర్గంలో 22,17, 094 మంది ఓటర్లున్నారని వివరించారు. వీరిలో 11,25,310 మంది పురుషులు, 10,91,587 మంది మహిళలు, 107 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని తెలిపారు. హైదరాబాద్ లోక్‌సభ పరిధిలో 57 నామినేషన్లుదాఖలయ్యాయని, పరిశీలనలో నిబంధనలు ఉల్లంఘించినందుకు 19 మంది అభ్యర్థులు తిరస్కరించినట్టు చెప్పారు.

**పోస్టల్ బ్యాలెట్ ముద్రణ..**

ప్రస్తుతం పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం బ్యాలెట్ పేపర్ల ముద్రణ కొనసాగుతున్నదని అనుదీప్ చెప్పారు.. హైదరాబాద్‌లో 1944 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు 203 మంది సెక్టోరల్ అధికారులను నియమించామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు.

## అనంతనాగ్‌లో పోలింగ్ వాయిదా

- లోక్‌సభ ఎన్నిక పోస్టుపోన్
- వర్షా లు,హిమపాతంతో ఇబ్బందులు
- వాస్తవానికి మే 7న అక్కడ పోలింగ్
- నిలిచిపోయిన రవాణ వ్యవస్థలు
- మే 25కు మార్చిన ఎన్నికల కమిషన్

జమ్మూకశ్మీర్ లో ఒక వైపు వర్షాలు కురుస్తుంటే.. మరో వైపు హిమపాతం ఇబ్బంది పెడుతోంది. డిఫరెంట్ సిచ్యుయేషన్‌లో అక్కడ జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. చాలా ప్రాంతాలకు రవాణ సౌకర్యాలు బంద్ అయ్యాయి. ఈ నేపథ్యంలో అనంత్ నాగ్ రాజౌరీ లోక్‌సభ స్థానంలో ఎన్నికలను మే 25వ తేదీకి వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్(ఈసీ) నిర్ణయించింది. ఈ మేరకు వివరాలు వెల్లడించింది.ఎన్నికల తేదీ మినహా తేదీ మినహా షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులు చేయలేదని ఈసీ వర్గాలు స్పష్టం చేశాయి. అయితే.. తొలుత ఈసీ ప్రకటించిన తేదీ ప్రకారమైతే మే 7న అక్కడ పోలింగ్ జరగాల్సి ఉంది. మాజీ సీఎం, పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ సహా 20 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. కాగా, ఈసీ నిర్ణయాన్ని పీడీపీ పార్టీ తప్పుబట్టింది. కాగా, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లో సెక్షన్ 56 కింద పోలింగ్ తేదీని మే 7వ తేదీ నుంచి 25కు మార్చినట్టు ఎన్నికల కమిషన్ చెప్పుకొచ్చింది.



# అభివృద్ధి పనులు జరగాలంటే దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి

**-గడ్డం వంశి ని భారీ మెజారిటీ తో గెలిపించాలి**

**-యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో ఇంటింట ప్రచారం నిర్వహించిన చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాడి రాజేందర్**

మన సాక్షి గొంతుక మే 01(చెన్నూర్)

మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం పలు గ్రామలలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చెన్నూర్ యూత్ మండల అధ్యక్షుడు జాడి రాజేందర్ గారు,ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ గ్రామాల అభివృద్ధి జరగాలంటే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని భారీ మెజారిటీ గెలిపించుకొని,దేశంలో నరేంద్ర మోడీ మత రాజకీయాలను రాష్ట్రంలో కెసిఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తూ నిత్యం నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసిన వీరిద్దరిని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని వారు కోరారు.కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే ఏకైక పార్టీ అని అన్నారు.అలాగే గ్రామాలలో టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్ ఫెయిల్ ఐన యువతకు పరీక్షలో ఫెయిల్ అయిన విద్యార్థులు ఎవరు కూడా అధైర్య పడొద్దని నిరాశ చెందకూడదని పరీక్ష తపితే మళ్ళీ రాయవచ్చు కానీ జీవితం పోతే మళ్ళీ రాదని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రేమకుమార్,శ్రీనివాస్,ప్రశాంత్,రాజబావు,సాయి,శేఖర్,పోచం, తిరుపతి,రాజన్న,శ్రీధర్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెషిన్ భగీరథ కార్మికులు ఐ ఎఫ్ టి యూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



చర్ల, మే 1, మన సాక్షి గొంతుక:

చర్ల మండల కేంద్రంలోని మిషన్ భగీరథ కార్మికులు ఐఎఫ్ టి యూ ఆధ్వర్యంలో బుధవారం మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యూ నాయకులు రెడ్డి మాట్లాడుతూ కార్మిక వర్గం చైతన్యవంతంగా మేడే స్ఫూర్తితో హక్కులకై పోరాడాలని పాలకుల కుట్రలను తిప్పి కొట్టాలని మోడీ ప్రభుత్వానికి ఫాసిస్టు పాలనకు చరమగీతం పాడాలని ఈ 138 వ మేడే నూ ఘనంగా నిర్వహించాం అన్నారు. 1886లో అధిక పని గంటల తగ్గింపుకై సరిపడే వేతనాలకై వెట్టి చాకిరికి వ్యతిరేకంగా కార్మిక వర్గ పొలికేకతో చికగో నగరం అట్టుడికి పోయిందని అన్నారు. 8 గంటల పని కోసం 138 సంవత్సరాల క్రితమే ఈ పోరాటం ప్రారంభమైనదని కార్మికుల డిమాండ్ల సాధనకై సమ్మె సైరన్ మోగించారని అన్నారు. ఆనాడు ఈ న్యాయమైన పోరాటాన్ని అనచడానికి కాల్పులు జరిపి ఐదుగురి కార్మికులను పొట్టన పెట్టుకున్న రోజే ఈ మేడే రోజు అని ఆయన తెలిపారు. అమెరికా నగరంలో చికాగో కార్మిక వర్గం రక్తం చిందించి 8 గంటల పని హక్కును ప్రపంచమంతా అమల్లోకి తెచ్చిందని ఆయన అన్నారు. ఆ మహనీయుల ప్రాణ త్యాగాలవలనే ఈరోజు కొన్ని వేల మంది కార్యకర్తల జీవితాల్లో బానిసత్వాలు తొలగి అదనపు పని భారం తగ్గి 8 గంటల పని అమల్లోకి వచ్చిందని తెలిపారు. అలాంటి మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకోవడమే మేడే రోజు వారికి ఇచ్చే నిజమైన ఘన నివాళి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మెషిన్ భగీరథ కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నాచారంలోనే ప్రకృతి నిక్కర్ మార్ట్ వద్ద చనిపోయిన వ్యక్తి

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా



నాచారంలోని ప్రకృతి నిక్కర్ మార్ట్ వద్ద శుక్రవారం రోజున రాత్రి మద్యం సేవించడానికి వచ్చిన కార్మికుడు ఉదయం శవమై కనిపించడంతో సాకైనా మద్యం కార్మికులు కుటుంబ సభ్యులు మద్యం సేవించిన తన అన్న చనిపోవడం ఏమిటి అని చనిపోయిన వ్యక్తి మొహం పైన కూడా దెబ్బలు ఉన్నాయి అనే కుటుంబ సభ్యులు చనిపోయిన వ్యక్తిని మద్యం షాప్ ముందు ఉంచి కుటుంబ సభ్యులు నిరసన చేపడుతున్నారు గతంలో కూడా మద్యం తాగి వ్యక్తి చనిపోయిన సంఘటన కూడా నాచారంలో చోటు చేసుకున్నది పోలీసుల వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నారు.

# కెసిఆర్ దత్తత గ్రామంలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

## ప్రజలు బిఆర్ఎస్ కే పట్టం కడతారు-ఎంపీపీ పాండుగౌడ్

గజ్వేల్,మర్కుక్,మే,01,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం కెసిఆర్ దత్తత గ్రామం ఎర్రవల్లిలో ప్రచారం నిర్వహిస్తూ కేవలం నాలుగు మాసాల పాలనలో తెలంగాణ ప్రజలకు పాలేవో,నీళ్లేవో తెలిసిపోయిందని ఎంపీపీ పాండు గౌడ్ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం అన్నారు.బిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మర్కుక్ మండలం మాజీ సీఎం కేసీఆర్ దత్తత గ్రామమైన ఎర్రవల్లి గ్రామంలో మరియు గ్రామ ఉపాధి హామీ పథకం కార్యక్రమం వద్ద ప్రజలకు బిఆర్ఎస్ కరపత్రాలు పంచుతూ బుధవారం రోజున పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి ఎంపీపీ పాండు గౌడ్ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి కి అఖండమైన మెజారిటీని ఇచ్చి అద్వితీయమైన గెలుపును సొంతం చేసి ఢిల్లీకి పంపి మన గల్లీలో పనులను సులువుగా చేసుకోవడానికి ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటూ తన రాజకీయ జీవితాన్ని మెదక్ ప్రజలకు అంకితం చేసే భావం కలిగి ఉన్నా వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని అన్నారు.100 కోట్ల ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద ప్రజల సమస్యలు తీర్చడానికి మన ముందుకు వస్తున్నారన్నారు.గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తుందని,ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు ఓటు వేసి కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.కాంగ్రెస్,



బీజేపీ పార్టీలు డిల్లీ కేంద్రంగా పనిచేస్తాయని,కేసీఆర్ తెలంగాణ ప్రజల కేంద్రంగా పనిచేస్తారని తెలిపారు.ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు ఓట్లు వేసి ఘన విజయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ నాచారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ హరి పంతులు,సిద్దిపేట జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మ్యకల కనకయ్య ముదిరాజ్,మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాల్ రాజు తాజా మాజీ సర్పంచ్ ప్రవీణ్,మాజీ సర్పంచ్ లక్కాకుల నరేష్, మాజీ వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్,మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటయ్యయాదవ్,మాజీ ఉపసర్పంచ్ కనకయ్యయాదవ్,మాజీ ఎస్సీసీఎల్ అధ్యక్షులు గ్రీసు మల్లేశం,సినియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి,శ్రీశైలం యాదవ్,పర్శరాములు,నర్సింహా రెడ్డి,జంగులు యాదవ్, కుంట యాదగిరి,బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు ప్రపంచ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ పాండుగౌడ్ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం





గజ్వేల్,మర్కుక్, మే,01,మనసాక్షి గొంతుక


ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీపీ పాండు గౌడ్ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం.మే 1 న ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మాజీ సీఎం దత్తత గ్రామం అయినా ఎర్రవల్లి గ్రామంలో కార్మిక సంఘం సభ్యుల సామ్రాజ్యవాద,పెట్టుబడి దారి,దోపిడి వ్యవస్థలో వెట్టిచాకిరి,బానిసత్వానికి వ్యతిరేకంగా కార్మిక హక్కుల కోసం పోరాడి అమరులైన కార్మికులకు నివాళు లర్పించి,కార్మికుల చిహ్నంగా భావించే జెండాను గ్రామ కార్మికుల సంఘం సభ్యుల సమక్షంలో ఎగరవేయడం జరిగింది. అనంతరం గ్రామంలో నీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ1866 సంవత్సరంలో చికాగో లో 8 మంది కార్మికులు ప్రాణాలు అర్పించారని తెలిపారు.నాటి నుండి నేటి వరకు ప్రపంచంలోని అన్ని దేశాల్లో కార్మికులు,శ్రామికులు మే 1వ తేదీన ఒక పండుగలా జరుపుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాల్ రాజు,రామ్మోహన్ రెడ్డి,కార్మిక సంఘం సభ్యులు తొందూర్ శేఖర్,తొందూర్ ఎల్లయ్య, కొంతం జహంగీర్,అక్కరం బిక్షపతి,మల్లని యాదయ్య, తడెం సత్తయ్య,తడెం రాములు,సైదు రవి,మల్లని బాబు,ఏరోల్లా దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు కలమడుగు రాజేందర్



మన సాక్షి గొంతుక/ ప్రతినిధి విఠల్

తెలంగాణ స్వచ్ఛ ఆటోటిప్పర్ కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కలమడుగు రాజేందర్ గారి ఆద్వర్యంలో లోయర్ ట్యాంక్ బండ్ లోని డంపింగ్ యార్డ్ లో మే-డే ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ1866 సంవత్సరంలో చికాగో లో 8 మంది కార్మికులు ప్రాణాలు అర్పించారని తెలిపారు.నాటి నుండి నేటి వరకు ప్రపంచంలోని అన్ని దేశాల్లో కార్మికులు,శ్రామికులు మే 1వ తేదీన ఒక పండుగలా జరుపుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కాత్రావత్ గోపాల్ నాయక్, హంసరాజు, అర్జున్, ప్రవీణ్, రమేష్,రేణుకుమార్,పరుశురాం, మచ్చగిరి, మహానంది,ప్రభాకర్,జగపతి నాయక్,లక్ష్మణ్, రాము తదితరులు పాల్గొన్నారు.



# గంధం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గడపగడప ప్రచారం

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్ర

గౌరవ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు, ఈరోజు ఉదయం మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఆరవింద్ నగర్ ,జనప్రియ అపార్ట్మెంట్ వరకు ఇంటింటి ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ,బిఆర్ఎస్ సినియర్ నాయకులు – మధుసూదన్ రెడ్డి , సంపత్ రావు , బాలకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి ,కొప్పు నర్సింగ్ రావు ,సురం శంకర్,బొసాని పవన్,చాంద్ పాషా,శ్రీకాంత్ గౌడ్ , డాన్ శ్రీను,శంకర్ అన్న , మద్దూరి శ్రీనివాస్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,మనీష్ , ధనుంజయ్ గౌడ్,సాగర్,వెంకటేష్ చారి రవి ,చేగురి శ్రీను,ఆనంద్ యదవ్ ,టోనీ ,అపీల్ శ్రీనివాస్,రామచంద్ర చారి,గోపి చారీ ,వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి,సీమా ఆశోక్ ,నవీన్ ,నందు , రాజు ,మారుతీ ,ప్రేమ్ , లడ్డు ,సాజన్,కుతుబ్ పాషా ,రఫిక్ , సంధ్య ,జానకి,స్వప్నా ,రాధమ్మ ,కుర్న లక్ష్మి,మంజుల,విజయలక్ష్మి , భాగ్య ,సబితా,ఉద్యమకారులు, సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్**



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.


జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం సిపిఎం పార్టీ సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఘనంగా మేడే ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ138 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో కార్మికులు ఎనిమిది గంటల పని దినాల కోసం పెద్ద ఎత్తున పోరాట ఫలితంగా కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని కొన్నిహక్కులు సాధించుకోవడం జరిగింది కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి కార్మికుల హక్కులను కర్షకుల హక్కులను కాలరాస్తూ కార్మికుల ప్రజలపై విపరీతమైన ధరలబారాలు మోపుతూ ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని అన్నారు కార్మికుల పొట్టగొట్టే కార్మిక చట్టాలను అలాగే రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చిందని అటువంటి బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్నటువంటి చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు భవిష్యత్తులో మే డే స్ఫూర్తితో పెద్ద ఎత్తున పోరాటాలలోకి వచ్చి తన హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అన్న పోయిన రాజు, సిపిఎం పార్టీ మండల నాయకులు, బైరగోని బలరాముడు, రావుల రవీందర్ రెడ్డి ,మిన్నలాపురం ఎల్లయ్య, రామగళ్ళ అశోక్ అన్న పైన శ్రీనివాస్, తాడూరి వెంకటమ్మ, శాఖా కార్యదర్శులు బోధ సుధాకర్, జైర్పోతుల రవి, తాడేం రాములు, బుర్రి సుధాకర్, మహంకాళి జనార్ధన్, బోడపట్ల బాలరాజు, అమాలి కార్మికులు భావనల పెళ్లి పెంటయ్య ,సిద్ధిరాములు ఎలా కొమురయ్య, గిరి ఎర్ర కనకయ్య, బండి నరసింహులు, గజ్వేల్ రమేష్ కుక్క సావు నరసింహులు, రావుల ఎల్లారెడ్డి ,కనకయ్య ఆటో కార్మికులు సుధాకర్ రెడ్డి, శ్రీను, కనకయ్య ,రాజు గ్రామపంచాయతీ కార్మికులు కృష్ణ లక్ష్మి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వస్తేనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వద్యాల నరసింహ రెడ్డి**
**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు**

మన సాక్షి గొంతుక / షాద్ నగర్ ప్రతినిధి:-

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యమవుతుందని, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే వృధా అవుతుందని వెలి జర్ల మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వద్యాల నరసింహ రెడ్డి పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు గ్రామం లోని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హామీలను ఆయన వివరించారు. అలాగే కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ వస్తేనే ఇద్దరమ్మా రాజ్యం సాధ్యమవుతుందని వివరించారు. దేశ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డి హస్తం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రామాలు అభివృద్ధి సాధించాలంటే హస్తం గుర్తుకే ఓటు వేయాలని, దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ఇందిరమ్మ రాజ్యం ప్రగతి సాధ్యం అవుతుందని అన్నారు. ఎంపీ అభ్యర్థి వంశీ చందు రెడ్డిని గెలిపిస్తే పార్లమెంటు సభలో మాట్లాడి మన రాష్ట్రం కోసం నిధులు తీసుకొస్తాడని తెలిపారు. మనసున్న



మహారాజు వంశీ చందు రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ సర్పంచ్ ఈరమోని రాజు, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మట్ట వెంకటేష్, శేఖర్, వట్టేల మహేష్, మైనార్టీ యువ నాయకుడు అన్వర్, జాంగారి రవి, అని మీ గణేష్ గౌడ్, కె వి ఎం, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గౌరీ లంకేష్ స్ఫూర్తితో జర్నలిస్టుల హక్కులకై పోరాడుదాం..!

**- పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు**
**- కలం కార్మికుల జెండాను ఎగరవేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్**

మన సాక్షి గొంతుక /పాలకుర్తి ,మే01

రాజ్యం చేస్తున్న కుట్రలను ఎండ గడుతూ మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకై దుండగుల చేతుల్లో హత్యకు గురైన సినియర్ జర్నలిస్టు యోధురాలు గౌరీ లంకేష్ స్ఫూర్తితో జర్నలిస్టుల హక్కులకై సమిష్టిగా పోరాటం చేయాలని పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గూడూరు లెనిన్ ప్రధాన కార్యదర్శి చెరిపెల్లి అశోక్ లు అన్నారు.బుధవారం మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పాలకుర్తి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు మాసంపెల్లి నాగన్న అధ్యక్షతన కలం కార్మికుల జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గూడూరు లెనిన్ జెండా ను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాలకులను ప్రశ్నిస్తూ సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉన్న జర్నలిస్టుల భద్రత పెద్ద సవాలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మీడియా ను అదుపు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయిని జర్నలిస్టులు భయం భయంగా పని



చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు యాక్టును అమలు చేయాలని డిమాండ్ చేసారు. జర్నలిస్టు యోధులు సోయబుల్లాఖాన్, ఎన్ కౌంటర్ దశరథ రామ్ లు సంధించిన అక్షర తూటాల సాక్షిగా జర్నలిస్టుల ఉద్యోగభద్రత, పెన్షన్, భీమా సౌకర్యం కోసం సమిష్టిగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సినియర్ జర్నలిస్టులు బండిపెల్లి మధు రావణ్, గాదెపాక కిరణ్,కొత్తకొండ వాసు,తూటి పర్శ రాములు, గుమ్మడి రాజుల సాంబయ్య, కమ్మగాని నాగన్న,గజ్జి సంతోష్, అబ్బోజు యాకస్వామి, మారోజు భాస్కర చారి, కమ్మగాని వెంకటేశ్వర్లు, వన్నాల ధనుంజయ్, గంగారపు విజయ్, కోతి సుధాకర్, కోల రాము, తాడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం భాజపాను గెలిపించండి

**బీజేపీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా**

మన సాక్షి గొంతుక /జనగామ రూరల్:

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించాలని కోరుతూ వారికి మద్దతుగా జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త ఆధ్వర్యంలో జనగామ పట్టనంలోని 26,27 వార్డు లో ఇంటిట ప్రచారం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా హరిచంద్ర గుప్త మాట్లాడుతూ మోడీ పరిపాలన 370 ఆర్టికల్ పెద్ద నోట్ల రద్దు రామ మందిరం త్రిబుల్ తలాక్ ఎయిర్పోర్ట్స్ రైల్వే ఆధునికరణ నేషనల్ హైవేస్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు దృష్టిలో పెట్టుకొని రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చెందాలంటే కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మోడీ ని ప్రధానిని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాసుల సంతోష్,ఎర్రం ప్రసాద్,సంపత్, మరియు బిజెపి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జనగామ రూరల్ పరిధిలో........

మండలంలోని అడవికేశ్వాపూర్ గ్రామం లో బీజేపీ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.నరేంద్ర మోడీ సాధించిన విజయాలు దేశ ప్రగతి అభివృద్ది పథంలో నడిపిన తీరు ను మరియు మళ్లీ గెలిస్తే ఏం చేస్తాడు అనేటువంటి అంశాలను గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి మన బూర నర్సయ్య గౌడ్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరడం జరిగింది.ఇంటింటి ప్రచారం లో భాగంగా జనగామ మండల కోశాధికారి విశ్వనాదుల రాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఉత్క%శీ% గణేష్ కుమార్ 183 బూత్ అద్యక్షులు యాట యాకయ్య, ఉపాధ్యక్షులు బానోత్ నర్ష తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగోల్ల పహాడ్ గ్రామంలో.......

భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకు బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.







# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

ఘట్కేసర్ 1 మే (మన సాక్షి గొంతుక)

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ పట్టణంలో 138వ మేడే ఉత్సవాలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కల్లూరి జయచంద్ర పాల్గొని, 200 మంది పైగా గ్రామపంచాయతీ, రోజువారి కూలీలు మరియు భవన నిర్మాణ కార్మికులతో కలిసి, మహా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఘట్కేసర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్మిక మరియు రైతు వ్యతిరేక విధానాల్ని ఖండిస్తూ, 2014 నుండి 2023 వరకు, కేంద్ర బిజెపి ప్రభుత్వం మరియు రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు కార్మికుల్ని నిట్ట నిలువుగా దోపిడీ చేశాయని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వాలు కార్మికుల హక్కులను ధ్వంసం చేసినందుకే, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రతిపక్షాల్లో కూర్చోబెట్టిందన్నారు. అదే క్రమంలో ఈ నెల 13వ తేదీ జరిగే పార్లమెంటు ఎన్నికల్లో, బిజెపి పార్టీని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని, కార్మిక వర్గానికి సిపిఐ పార్టీ కార్యదర్శి ఈశ్వర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు యం. రామచందర్, ఏ. మల్లేష్, రామ్ కుమార్, భూపాల్, శ్రీరామ్, ఆండాలు, సువర్ణ, అరుణ, జి. నరసింహ, కృష్ణ, సిపిఐ నాయకులు ఆదినారాయణ, సోమన్న, సదాశివం, బాలాజీ, సంజీవ, బి ఓ సి నాయకులు ఉపేందర్, తిరుమలయ్య, చలపతి, గాంధీ, శ్రీను, చిన్న నాయక్, ఆంజనేయులు, రమేష్, హనుమంతు, కృష్ణ, లక్ష్మమ్మ మరియు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంటుపై కాషాయ జెండ ఎగుర వేస్తాం-బొక్కల కనుకయ్య



గజ్వేల్,మే,01,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తెగులు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు స్థానం పై కాషాయ జెండ ఎగుర వేస్తాం అని తీగుల్ గ్రామ బిజెపి కార్యకర్త బొక్కల కనకయ్య అన్నారు.తిగుల్ గ్రామంలో గల ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో బిజెపి కి ఆదరణ రోజు రోజుకు పెరుగుతుందని, గల్లీలో లో ఎవరున్నా డిల్లీలో మాత్రం మోడీ ఉండాలని ప్రజలు అనుకుంటున్నారు. మా ఓటు బీజేపీకే వేస్తామని ప్రజలే మాకు తెలియ చేస్తున్నారని ఆయన అన్నారు.గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తిగుల్ గ్రామానికి చేసిందేమీ లేదని ఎస్సీ కాలనీలో ఒక్క డబుల్ బెడ్రూం ఇచ్చిన పాపాన పోలేదని ఎక్కడ చూసినా పూరి గుడిసెలె ఉన్నాయని డ్రైనేజ్ వ్యవస్థ అద్వాన్నగం ఉందని కాలనీలో ఎక్కడ చూసినా సమస్యలు తప్ప అభివృద్ధి శూన్యం అని ఆయన విమర్శించారు.బీజేపీ తోనే గ్రామ అభివృద్ది సాధ్యం అని అందరూ తప్పకుండా బిజెపి కి ఓటు వేసి బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ భూత్ అద్యక్షులు బొక్కల నర్సింలు,ఉద్దేమరి రాజు,కయ్యం ఉపేందర్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఈసీ కీలక నిర్ణయం.. పోలింగ్ సమయం పెంపు

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. పోలింగ్ సమయాన్ని గంటపాటు పొడిగిస్తున్నట్లు ఈసీ ప్రకటించింది. తెలంగాణలో ఈ నెల (మే) 13న లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్‌కు సమయం ఇచ్చారు. తాజాగా ఆ సమయాన్ని సాయంత్రం 6 గంటల వరకు పొడిగించారు. అయితే నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్ నిర్వహిస్తామని ఏజెన్సీ స్పష్టం చేసింది.





# జనసంద్రంగా బచ్చన్నపేట

**- టిఆర్ఎస్ పార్టీని తెలంగాణలో బొంద పెడతాం**

**- 50వేల మెజార్టీతో కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించండి**



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

మునుగోడుఎమ్మెల్యే ,భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంఛార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి అని, బచ్చన్నపేట మండలకేంద్రంలోగోపాల్ నగర్ గ్రామము నుండి, కార్యకర్తలు నాయకులతో కలిసి భారీ ర్యాలీగా బచ్చన్నపేట చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎంఎల్ఏ , చీఫ్ విప్, బిర్లా ఐలయ్య, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నగపురి రాజలింగం,జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశం సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లు మాట్లాడుతూ10 సంల పాలనలో ఇచ్చిన హామీలను బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలునెరవేర్చలేకపోయాయి. మనం సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలి అంటే చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఓట్లు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. రాబోయే రోజులలో చేర్యాల నియోజకవర్గం కాబోతుంది . బచ్చన్నపేట ప్రాంతం కాంగ్రెస్ పాలనలో నే అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ

7 నియోజకవర్గ లలో జనగామ ఎక్కువ మెజారిటీ, ఇస్తుందని అనిపిస్తుందని అన్నారు. పళ్ల రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్ల తో గెలిచిండు అన్నారు. సోనియాగాంధీ మిగులు బడ్జెట్ తో తెలంగాణ ఇస్తే, అప్పుల తెలంగాణ గా కెసిఆర్ చేసిండు. బీసీ ఎస్టీ, ఎస్సీ లకు పంగా నామాలు పెట్టడానికి మోడీ 400 సీట్లు అంటున్నడు. మన రాజ్యాంగం నుమార్చడానికి ,ఆదాని అంబానీ కి పట్టం కట్టే మోడీ కి సమాధి కట్టాలి. జాతీయ ఉపాధి హామీ పథకం తీసివేయాలి అని చూస్తున్నాడు మోడీ. చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి అని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే నాగపూరి రాజలింగం మాట్లాడుతూ

బచ్చన్నపేట లో 30 పడకల హాస్పిటల్, మోడల్ స్కూల్, గృహ నిర్మాణ కార్యక్రమం క్రింద 300 ఇళ్లు పేదలకు గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇవ్వడం జరిగింది. నియోజకవర్గంలో 2 వేల ఎకరాలు గృహ నిర్మాణం క్రింద ఇవ్వడం జరిగింది,10 వేల ఇల్లు నిర్మాణం చేయడం జరిగింది. నియోజకవర్గంలో దేవాదుల తీసుకుని రావడం జరిగింది. చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలి అని కోరారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ

మా అన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2009 లో పార్లమెంట్ కు పోయి తెలంగాణ తీసుకుని వచ్చాడు. నేను ఒక మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చాను. ఒక కార్యకర్తకు 20 సంల తర్వాత నాకు సీటు ఇవ్వడం జరిగింది. ఫోన్, ట్యాపింగ్ తో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని మోసం చేశారు. మనం మోసం చేసిన వారిని దెబ్బకు దెబ్బ తీయాలి అంటే 40,50 వేల ఓట్ల మెజారిటీతో నన్ను గెలిపించాలి. గతంలో ఎమ్మెల్యేలకు కేసిఆర్ టైము ఇచ్చేవారు కాదు కానీ ఇప్పుడు 10 నిమిషాలలో ప్రతి ఎమ్మెల్యే లను రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. మీ బిడ్డ, తమ్ముడు, అన్నగా నన్ను గెలిపిస్తే, రాజగోపాల్ రెడ్డి అడుగు జడల్లో నడూస్తూ మీ కష్ట నష్టాలలో పాల్గొంటాను అని, అన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ

2018 లో నేను ఒక్కడిని మైక్ లేకుండ మాట్లాడితే 100 మంది కౌరవులకు దద్దరిల్లేది. బిఆర్ఎస్ పార్టీ చచ్చిపోయింది. పళ్ల రాజేశ్వర్ రెడ్డి లీడర్ కాదు. గతంలో తెలంగాణ ఉద్యమంలో ఉన్నాడా. జనగామ నియోజకవర్గంలో ఉన్న ఉద్యమ కారులు ఆలోచించండి. ఫోన్ ట్యాపింగ్ హై కోర్టు లో రుజువు అయితే,30 మంది ఎమ్మెల్యే లు గద్దె దిగుతారు. కాళేశ్వరం రుజువు అయితే కెసిఆర్, కేటీఆర్ అండమాన్ నికోబర్ దీవులలో ఉన్న జైలుకు వెళ్తరు. కాంగ్రెస్ ప్రభుత్వం వలన తెలంగాణ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ కుటుంబ పార్టీ కాదు,ఇది ప్రజల పార్టీ. బిడ్డ జైల్లో ఉంటే ఒక్కసారి చూడనోడు, సిగ్గులేక తెలంగాణ మళ్ళీ తిరుగుతూ ఉన్నాడు. టిఆర్ఎస్ పార్టీని తెలంగాణలో బొంద పెడతాం అని చెప్పుము,చేసాము. జనగామ నియోజకవర్గంలో 50 వేల మెజారిటీతో తమ్ముడిని గెలిపించాలి. జై కాంగ్రెస్ చేతి గుర్తుకు మన ఓటు అన్నారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, సీనియర్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్,జంగిటి విద్యనాథ్,ఎంపీటీసీలు పుష్ప బాలకిషన్, రాధ ఎల్లయ్య , ఎండి మసూద్, యువ నాయకులు ,ఎద్దు హరీష్, చెరుకూరి శ్రీనివాస్, వేముల వెంకట్ గౌడ్, మహాత్మ చారి పలు గ్రామా శాఖఅధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.









# అల్లూరి సీతారామరాజు @ 50 వసంతాలు

- తెలుగు సినిమా గౌరవాన్ని పెంచిన మూవీ
- శ్రీశ్రీ గీతానికి జాతీయ అవార్డు పురస్కారం
- నటశేఖర కృష్ణ సినీ జీవితంలో మరపురాని మూవీ

**తెలుగు సినిమా గౌరవాన్ని ఇనుమడింప చేసిన చిత్రాలు ఎన్నో వచ్చాయి... వాటిలో 'అల్లూరి సీతారామరాజు' తనదైన ప్రత్యేకతను చాటుకుంది... సినిమా అంటే కేవలం వినోద సాధనం మాత్రమే కాదు... అంతకు మించి వ్యక్తి నిర్మాణం, దేశభక్తి నిర్మాణం చేసే గొప్ప సాధనం అని నిరూపించింది 'అల్లూరి సీతారా మరాజు'. నటశేఖర కృష్ణ వందవ చిత్రంగా జనం ముందుకు వచ్చిన 'అల్లూరి సీతారామరాజు' 1974లో బ్లాక్ బస్టర్‌గా నిలచింది.**

సూపర్ స్టార్ కృష్ణ నట జీవితంలోని అత్యద్భుత చిత్రాల జాబితాను తయారు చేస్తే... అందులో అగ్రస్థానంలో నిలుస్తుంది 'అల్లూరి సీతారామరాజు' సినిమా. హీరో కృష్ణకు నటుడిగా పేరు ప్రఖ్యాతులతో పాటు... నిర్మాతగా కా సుల పంటనూ పండించిందీ సినిమా. కృష్ణ కెరీర్ లో రెండేళ్ళు వరుస బ్లాక్ బ స్టర్స్ గా నిలిచిన 'పండంటి కాపురం,' 'దేవుడు చేసిన మనుషులు' తర్వాత వచ్చి న 'అల్లూరి సీతారామరాజు' ఆయనకు హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్‌ను అందించింది.

**సొంత** నిర్మాణ సంస్థతో ఓ సౌకర్యం ఉంది. తాము అనుకు న్న విధంగా, అనుకున్న తీరు గా, అనుకున్న సమయంలో సినిమాను నిర్మించొచ్చు. నటుడు కృష్ణ కూడా అదే ఆలోచనతో 1970లో పద్మాలయా సంస్థను స్థాపిం చారు. తమ్ముళ్ళు హనుమంతరావు, ఆది శేషగిరి రావు ఆయనకు దన్నుగా నిలిచారు. ఓ పక్క బయటి బ్యానర్స్‌లో సినిమాలు చేస్తూ నే ప్రతిష్ఠాత్మక చిత్రాలను కృష్ణ నిర్మిస్తూ వచ్చారు. తొలియత్నంగా నిర్మించిన 'అగ్నిపరీక్ష' విజయం సాధిం చక పోయినా తర్వాత వచ్చిన మోసగాళ్ళ కు మోసగాడు, పండంటి కాపురం,దేవుడు చేసిన మనుషులు చిత్రాలు ఘన విజయం సాధించాయి. అదే ఊపుతో కృష్ణ సాహసించి ఓ నిర్ణయం తీసుకున్నారు. అదే అల్లూరి సీతారామరాజు చిత్ర నిర్మాణం!

**కృష్ణ** కథానాయకుడిగా వి.రామచంద్రరావు దర్శకత్వంలో 1968లో నెల్లూరు కాంతారావు నిర్మించిన 'అసాధ్యుడు' చిత్రంలోని ఓ నృత్య రూపకంలో కృష్ణ తొలిసారి అల్లూరి సీతారామరాజుగా కనిపించారు. ఓ రకంగా అసా ధ్యుడు సినిమాలో వేసిన అల్లూరి పాత్రకు వచ్చిన స్పందనతోనే కృష్ణకు పూర్తి స్థాయిలో సీతారామరాజు సినిమా చేయాలనే కోరిక కలిగింది. చిత్రం ఏమంటే అది కార్యరూపం దాల్చడానికి ఆరు సంవత్సరాలు పట్టింది. ఈ మధ్యలో శోభన్ బాబు హీరోగా డి.ఎల్. నారాయణ అల్లూరి సీతారామరాజు చిత్రం నిర్మించాలని అనుకున్నారు. అందుకోసం సుంకర సత్యనారాయణతో స్క్రిప్ట్ రాయించారు. అలానే నిర్మాతలు శేఖర్ బాబు, ఎన్.వి. సుబ్బరాజు సైతం విడి విడిగా ఇలాంటి ఓ ప్రాజెక్ట్ చేపట్టాలని భావించారు. కానీ వారికి కుదరలేదు.

**'అసాధ్యుడు** సినిమా సమయంలో మదిలో మెదిలిన ఆలోచనను 1973 లో కృష్ణ కార్య రూపంలోకి తీసుకొచ్చారు. 'దేవుడు చేసిన మనుషులు' తర్వాత తమ సంస్థ నుండి రాబోతున్న చిత్రం 'అల్లూరి సీతారామరాజు' అని ప్రకటన ఇచ్చారు. ఈ విషయం ఆ నోటా ఈ నోటా ఎన్టీఆర్ చెవిన పడింది. దాంతో ఆయ న కృష్ణను పిలిపించి,ఈ ప్రాజెక్ట్ ఆపేయమని నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. కృష్ణ అర్జునుడిగా 'కురుక్షేత్రం' సినిమా నిర్మిస్తే... తాను కృష్ణుడిగా నటిస్తానని హామీ ఇచ్చారు. కానీ ఎన్టీయార్ వెంటనే 'అల్లూరి సీతారామరాజు ' సినిమా నిర్మించడానికి సుముఖంగా లేకపోవడంతో... తాను ఆ పని వెనువెంటనే చేస్తానని కృష్ణ చెప్పేశారు. దేవుడు చేసిన మనుషులు సినిమాలో అన్నదమ్ము లుగా నటించి గొప్ప పేరు తెచ్చు కున్న ఎన్టీయార్, కృష్ణ మధ్య ఆ తర్వాత వచ్చిన 'అల్లూరి సీతారామరాజు' పూడ్చలేని అగాధాన్ని సృష్టించింది.


**అల్లూరి** సీతారామరాజు సినిమా షూ టింగ్ మొదలైన మూడో రోజే దర్శకుడు రామ చంద్రరావు హాస్పిటల్‌లో చేరారు. ఆ తర్వాత డిశ్చార్జ్ అయ్యి వచ్చిన కొద్ది రోజులకే కృష్ణ తల్లి జి. నాగరత్నమ్మకు బాగోలేదనే కబురు వచ్చింది. వెంటనే కృష్ణ తెనాలి వెళ్ళి, అక్కడ నుండి తల్లిని తనతో వైద్యం నిమిత్తం చెన్నయ్ తీసుకొచ్చారు. ఇక సినిమా షూటింగ్ పూర్తి కాకముందే... 1974 ఫిబ్రవరి 14న దర్శకులు రామచంద్రరావు అనారోగ్యం తో కన్నుమూశారు. దాంతో దర్శకత్వ బాధ్యతల ను కృష్ణ తన భుజానికెత్తుకున్నారు,యాక్షన్ సీన్స్‌ను కె.ఎస్.ఆర్. దాస్‌తో తీయించారు.

**'అల్లూరి సీతారామరాజు'** చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా రూపొందించాలని భావించిన కృష్ణ దీనిని తొలి సినిమాస్కోప్, ఈస్ట్‌మన్ కలర్‌గా తెరకెక్కించారు. ఈ చిత్ర నిర్మాణం లో సహకరించిన మరో వ్యక్తి రచయిత మహా రథి. అల్లూరి సీతారామరాజు కథ మీదున్న ప్రే మతో పలు చిత్రాలను వదులుకుని, ఈ సినిమా మీదనే పూర్తిస్థాయి దృష్టి పెట్టి అద్భుతంగా సం భాషణలు రాసి ఘన విజయానికి కారకులయ్యారు.

**సంగీతం..** 'అల్లూరి సీతారామరాజు' చిత్రానికి సంగీతాన్ని సమకూర్చిన ఆదినారాయణరావు పాత్ర కూడా అంత చిన్నదేమి కాదు. ఓ మ్యూజికల్ హిట్‌గా నిలపడానికి ఆ యన కంకణం కట్టుకున్నారు. ఇందులో ఆదినారాయణరావు స్వరపర్చి న పాటల్లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది మహాకవి శ్రీశ్రీ రాసిన ''తెలు గువీర లేవరా... '' గీతం. ఈ పాట ఏకంగా జాతీయ స్థా యిలో ఉత్తమ గీత రచయితగా శ్రీశ్రీకి అవార్డును తెచ్చిపెట్టింది. ఓ తెలుగు పాటకు జాతీయ స్థాయిలో అలాంటి గౌరవం దక్కడం అదే మొదటిసారి.

**అష్టకష్టాలు** పడి తెరకెక్కించిన 'అల్లూరి సీతారామరాజు' చిత్రం 1974 మే 1వ తేదీ విడుదలైంది. అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. 'అ ల్లూరి సీతారామరాజు' సినిమా 18 కేంద్రాలలో వంద రోజులు, రెండు కేం ద్రాలలో 25 వారాలు, షిఫ్టింగ్‌తో హైదరాబాద్‌లో సంవత్సరం పాటు ఆడింది. అలానే రిపీట్ రన్‌లో హైదరాబాద్‌లో ఈ సినిమా వంద రోజులు ఆడటం విశేషం. ఈ సినిమా విజయోత్సవ సభ 1975 మే 1న చెన్నయ్ లో ఘనంగా జరిగింది.

**కృష్ణ నటజీవితంలో** మరపురాని, మరచిపోలేని చి త్రంగా 'అల్లూరి సీతారామరాజు' నిలచింది... ఈ సిని మా చూసిన తరువాతే కృష్ణకు ఎంతోమంది అభిమానులు పోగయ్యారు. ఇప్పటికీ కృష్ణ ఫ్యాన్స్‌కు ముందుగా గుర్తు కొచ్చే సినిమాగా అల్లూరి సీతారామరాజు మి గిలి పోయిం ది.






## రిలీజ్ డేట్ పిక్స్

స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో కమలహాసన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ఇండియన్ 2.ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తోంది.భారతీయుడు సీక్వెల్ గా రాబోతున్న 'ఇండియన్2' పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ వేగంగా జరుగుతోందని సినీ వర్గాలు తెలిపాయి. అయితే... విశ్వనటుడు కమల్ హాసన్ హీరోగా నటిస్తున్న 'ఇండియన్ 2' మూవీ విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రాన్ని జూన్ 13న విడుదల చేసేందుకు మేకర్స్ నిర్ణయించినట్లు సమాచారం. అలాగే మే 15న ప్రీ రిలీజ్ ఫంక్షన్ నిర్వహించనున్నట్లు టాక్. డైరెక్టర్ శంకర్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. సిద్ధార్థ్, సముద్రఖని కీలకపాత్రలు పోషిస్తున్నారు. అనిరుద్ మ్యూజిక్ అందిస్తున్నారు.




## ఉత్తమ నటుడిగా నవీన్ చంద్ర

గతేడాది నవంబరులో థియేటర్లలో రిలీజై, ప్రేక్షకులను థ్రిల్ చేసిన పొలిమేర 2 సినిమా ప్రతిష్ఠాత్మక 'దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్' అవార్డు సొంతం చేసుకుంది. మరోవైపు, శ్రీసింహా హీరోగా తెరకెక్కిన 'ఉస్తాద్' చిత్రానికి ఆ ఫెస్టివల్‌లో 'ఆనరరీ జ్యూరీ మెన్షన్' విభాగంలో ఆ అవార్డు దక్కింది. మరోవైపు 'మంత్ ఆఫ్ మధు' చిత్రానిగానూ నవీన్ చంద్ర ఉత్తమ నటుడి అవార్డు అందుకున్నారు. నవీన్ చంద్ర, స్వాతి ప్రధాన పాత్రల్లో శ్రీకాంత్ నాగోతి తెరకెక్కించిన ఈ సినిమా 2023 అక్టోబరులో థియేటర్లలో విడుదలైంది. తమ సినిమాకు పురస్కారం రావడం పట్ల ఉస్తాద్ చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని పంచుకుంటూ చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేసింది. ''ప్రేమతో మేం తెరకెక్కించిన ఈ సినిమాకి అవార్డు వచ్చింది. దీనికి కారణమైన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు'' అని పేర్కొంది.



## ఈ నవ్వు చాలు.. పడిపోవడానికి

ఇటీవల కాలంలో బాగా పాపులర్ అయిన బ్యూటీలలో మీనాక్షి చౌదరి టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ ఎలాంటి డ్రెస్ లో కనిపించినా కూడా కుర్రాళ్ళ మనసును ఇట్టే దోచేస్తూ ఉంటుంది. సినిమాల కంటే ఆమె సోషల్ మీడియాలోనే తన గ్లామరస్ ఫోటోలతో ఎక్కువగా తన ఫ్యాన్ ఫాలోవర్స్ ను పెంచుకుందని చెప్పవచ్చు. ఇక సోషల్ మీడియాలో అప్పుడప్పుడు పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరైనా సరే షాక్ అవ్వాల్సిందే. అమ్మడు తన నవ్వుతోనే కుర్రాళ్ళ గుండెలను మాయ చేస్తోంది అని చెప్పవచ్చు. రీసెంట్ గా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలలో పెద్దగా గ్లామర్ హైలెట్ కాకపోయినప్పటికి కూడా తన నవ్వుతూనే మైమరిపించింది. దీంతో ఫాలోవర్స్ చాలా పాజిటివ్ గా రియాక్ట్ అవుతూ ఉన్నారు. నీ నవ్వుతూనే గుండెల్లో గుచ్చేస్తున్నావు అంటూ మరికొందరు కామెంట్ చేస్తున్నారు.